

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

శుక్రవారం 19 డిసెంబర్ 2025 పేజీలు 8

నల్గొండ
యాదాద్రి
సూర్యాపేట


# హస్తందే హవా



**ఉమ్మడి జిల్లా పంచాయతీ పోరులో 1781 పంచాయితీలు కాంగ్రెస్‌కు 1136, బిఆర్ ఎస్ 475, బిజెపి 22, ఇతరులు 145**

**ఉమ్మడి నల్లగొండ జిల్లాలో గ్రామ పంచాయతీ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ హవా కొనసాగుతోంది. కాంగ్రెస్ మద్దతిచ్చిన అభ్యర్థులు మెజార్టీ గ్రామాల్లో గెలుపొందారు. మొదటి, రెండవ, మూడవ విడతలలో అత్యధిక సర్పంచ్ లను కాంగ్రెస్ మద్దతిచ్చిన అభ్యర్థులే గెలువగా, బిఆర్ ఎస్ రెండవ స్థానంలో నిలిచింది.**

**మేజర్ న్యూస్, ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో:** గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా హవా కొనసాగింది. ఆ పార్టీ మద్దతు దారులే అత్యధిక స్థానాల్లో గెలుపొందారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో మూడు విడతల్లో 1782 గ్రామ పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించేందుకు ఎన్నికల సంఘం చర్యలు చేపట్టింది. అయితే నల్గొండ జిల్లాలోని అనుముల మండలం పేరూరు, మాడుగులపల్లి మండలం అభంగాపురంలో అభ్యర్థులు లేక సర్పంచ్ స్థానాలకు, అదే మండలంలోని హిందువుల లో న్యాయవివాదంలో సర్పంచ్ తో సహా వార్డు సభ్యుల స్థానాలు ఎన్నికలు పూర్తిగా ఆగిపోయాయి. దీంతో ఉమ్మడి జిల్లాలోని 1779 గ్రామాల్లో సర్పంచ్ స్థానాలకు 1781 గ్రామాల్లో వార్డు స్థానాలకు ఎన్నికలు జరిగాయి. కాంగ్రెస్ పార్టీ మద్దతుదారులకు 1136 స్థానాలు రాగా, 475 బీఆర్ఎస్ మద్దతు దారులకు, బిజెపికి 22 స్థానాలు, సిపిఐ, సిపిఎం ఇతరులకు 145 స్థానాల్లో గెలుపొందారు. నల్గొండ జిల్లాలో 869 గ్రామపంచాయతీలు ఉండగా అందులో అత్యధిక స్థానాలు కాంగ్రెస్ పార్టీ దక్కించుకుంది. సూర్యాపేట జిల్లాలో 486 గ్రామ పంచాయతీలకు గాను 249 కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు గెలుపొందగా టీఆర్ఎస్ 118 స్థానాల్లో గెలుపొందారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో 417 గ్రామ పంచాయతీల గాను అత్యధిక స్థానాలను కాంగ్రెస్ గెలుచుకోగా రెండవ స్థానాలు టిఆర్ఎస్ నిలిచింది. స్వతంత్ర అభ్యర్థులు పదిమంది బిజెపి 8 సర్పంచి స్థానాలను గీల్చుకున్నారు ఏదేమైనప్పటికీ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మూడు విడతల్లో జరిగిన పంచాయతీ ఎన్నికల్లో హస్తం పార్టీదే హవా కొనసాగింది. త్వరలో జరగబోయే ఎంపిటీసీ, జడ్పిటిసి స్థానాల్లో కూడా కాంగ్రెస్ పార్టీ సత్తా చాటేందుకు అధికార పార్టీ ఎమ్మెల్యేలు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు.

# బీజేపీ కార్యాలయం ముట్టడి

**పాల్గొన్న డిసిసి అధ్యక్షుడు పున్న కైలాస్ నేత**



**నల్లగొండ ప్రతినిధి,మేజర్ న్యూస్:** నేషనల్ హెరాల్డ్ కేసులో గత పదేళ్లుగా అక్రమ కేసులతో సోనియా గాంధీ,రాహుల్ గాంధీ లను వేధింపులకు కేంద్ర ప్రభుత్వం వైఖరిని నిరసిస్తూ గురువారం నల్లగొండ పట్టణ కేంద్రంలోని బిజెపి కార్యాలయంను డిసిసి అధ్యక్షుడు పున్న కైలాస నేత ఆధ్వర్యంలో ముట్టడించారు. ఈ సందర్భంగా డిసిసి అధ్యక్షుడు పున్న కైలాస్ నేత మాట్లాడుతూ కోర్టు తప్పు పట్టడం తో బీజేపీ కేంద్ర ప్రభుత్వ అరాచకాలకు పాల్పడుతుందన్నారు. దేశవ్యాప్తంగా నిరసనలో భాగంగా వ్యతిరేకంగా నల్గొండలో ముట్టడిని చేపట్టామన్నారు. ముట్టడి సందర్భ కాంగ్రెస్ కార్యకర్తలను పోలీసులు అరెస్టు చేసి నల్గొండ టూటౌన్ పోలీస్ స్టేషన్‌కి (మిగతా వార్త 2వ పేజీలో)

# భారతదేశంలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న నరేంద్ర మోడీ

**బీజేపీ ప్రభుత్వానికి సరైన బుద్ధి చెప్తాం**

**యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బీర్ల ఐలయ్య**



**భువనగిరి ప్రతినిధి, మేజర్ న్యూస్:** కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ పై లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పై నేషనల్ హెరాల్డ్ కేసులో గత పదేళ్లుగా కేంద్రంలో బిజెపి ప్రభుత్వం చేస్తున్న అరాచకాలపై అక్రమాలపై తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ పిలుపుమేరకు గురువారం యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో బాబు జగ్జీవన్ రామ్ చౌరస్తాలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆలేరు శాసనసభ్యులు (మిగతా వార్త 2వ పేజీలో)

# ఎన్నికల్లో ఫలించిన త్రిముఖ వ్యూహం..

- **ప్రజా భరోసా తో ప్రజలకు చేరువైన పోలీస్**
- **చట్టాలు, శిక్షల పై విస్తృత అవగాహన**
- **బైండోవర్ అస్త్రం.. బైండోవర్ పరిణామం పై వివరణ**
- **బరిలో నిలిచిన అభ్యర్థులకు నిబంధనలపై కౌన్సిలింగ్**



**సూర్యాపేట ప్రతినిధి, మేజర్ న్యూస్:** గ్రామపంచాయతీ ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించడంలో జిల్లా పోలీస్ శాఖ ముందస్తు ప్రణాళికతో ముందుకెళ్ళింది. సిబ్బంది అందరూ బాధ్యత తీసుకొని కర్తవ్య దీక్షతో పని చేశారు. ప్రశాంత ఎన్నికల నిర్వహణ కోసం గ్రామ గ్రామాన ఎన్నికల నియమావళి పట్ల విస్తృత అవగాహన కల్పించి ప్రజల ఆలోచనలు మార్పు తెచ్చారు. ఈ మార్పు ప్రశాంత ఎన్నికకు మార్గం అయింది.

సూర్యాపేట జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికలు అత్యంత ప్రశాంత వాతావరణంలో నిర్వహించడంలో పోలీస్ త్రిముఖ వ్యూహం ఫలించింది అని చెప్పవచ్చు. ఎన్నికల్లో ఎలాంటి గొడవలు లేకుండా ప్రశాంత వాతావరణంలో జరపడం కోసం ముందుగా పోలీస్ శాఖను ప్రజలకు అత్యంత చేరువ చేయడం జరిగింది. దీనికోసం జిల్లాఎస్పీ నరసింహ అత్యంత పగడ్బందీ ప్రణాళికతో పోలీసు ప్రజా భరోసా అనే కార్యక్రమాన్ని జిల్లాలో ఎనిమిది నెలల క్రితమే ప్రారంభించారు. ఈ పోలీసు ప్రజా భరోసా కార్యక్రమం ద్వారా గడిచిన ఎనిమిది నెలల్లో 320 గ్రామాలను 60 విద్యాసంస్థలను పోలీసులు సందర్శించి పౌరుల సత్ప్రవర్తన, గ్రామాలలో శాంతియుత వాతావరణం, చట్టాల అమలు, నేరాలకు పాల్పడితే శిక్షల పరిణామం, యువత నడవడిక, అసంఘిక కార్యకలాపాలు, అక్రమ రవాణా, మహిళల భద్రత అంశాల గురించి ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించారు. తప్పు చేసిన నేరం చేసిన పోలీసు ఎలా స్పందిస్తారు, పోలీస్ కేసు తర్వాత శిక్షల వరకు వరకు ఎలాంటి పరిణామం ఎదుర్కోవాలి, కోర్టులో హాజరు కావడం, సమన్సు , అరెస్టు వారెంట్లు ఇలా ప్రజల్లో ఒక అవగాహన వచ్చింది. దీనిద్వారా నేరాలకు పాల్పడకుండా ఉండాలనే మార్పు ప్రజల్లో కలిగింది. ఈ పరిణామం జిల్లాలో గ్రామపంచాయితీ ఎన్నికల నిర్వహణకు అనుకూల వాతావరణాన్ని కల్పించడం జరిగింది. చట్టాల తీరుతున్నలపై అవగాహన కల్పించి ప్రజల ఆలోచనల్లో మార్పు తేవడంలో పోలీసులు సఫలీకృతులయ్యారు.

**బైండోవర్ అంటే కేసు కాదు.. సత్ ప్రవర్తనకోసం ఇచ్చే హామీ..**

ఎన్నికలనిర్వహణలో అత్యంత ప్రభావం చూపేది ఉండేది బైండోవర్ ప్రక్రియ. బైండోవర్ నియమ నిబంధనలకు సంబంధించి ముందస్తుగానే గ్రామాలలో విస్తృతంగా అవగాహన కల్పించారు . సూర్యాపేట పోలీసులు, బైండోవర్ అంటే కేసు కాదు అని ఇది సత్ప్రవర్తన కోసం ఒక వ్యక్తి రాసి ఇచ్చే హామీ పత్రమని, ఇచ్చిన హామీకి కట్టుబడి ఉండకుండా నేరం చేసిన తప్పులు చేసిన పూచికత్తు నగదు అని ఎమ్మార్వో వద్ద ప్రభుత్వానికి జమ చేయిస్తామని ముందు గానే ప్రజలకు వివరించారు. (మిగతా వార్త 2వ పేజీలో)

సూర్య



## ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే కాంగ్రెస్ సర్పంచుల విజయానికి తోడ్పాటు

**మోత్కూర్,మేజర్ న్యూస్:** రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపుకు నిదర్శనమని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. మోత్కూర్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తుంగతుర్తి నియోజకవర్గంలో 155 గ్రామాలకు,7 గ్రామాలు ఏకగ్రీవం అయ్యాయని,మిగతా వాటిలో 110 గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులే గెలిచారని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ ప్రజాపాలనలో స్థానిక ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయన్నారు. మోత్కూరు మండలంలో అనేక సమస్యలు ఉన్నాయని ప్రజలు తమ దృష్టికి తీసుకొస్తున్నారని అందులో భాగంగా దత్తప్పగూడెంలో చెక్ డ్యామ్ సమస్యను తన దృష్టికి తీసుకు వచ్చారని ఈ అంశాన్ని త్వరలో ముఖ్యమంత్రి దృష్టికి తీసుక పోయి అ చెక్ డ్యామ్ నిర్మాణ పనులు ప్రారంభించనున్నట్లు తెలిపారు. స్థానిక సెక్రెడ్ హార్ట్ హైస్కూల్ ప్రక్కన ఉన్నటువంటి నాలుగు ఎకరాల భూమి విషయంలో హైకోర్టు ప్రభుత్వ భూమి అని తీర్పునిచ్చిందని ఈ విషయంపై జిల్లా కలెక్టర్ తో మాట్లాడినట్లు, అతి తొందరలోనే వినియోగంలోకి తీసుకొస్తామన్నారు. మున్సిపల్ పరిధిలోని బుజిలాపురంలో నేడు సోలార్ ప్రాజెక్ట్ ను కలెక్టర్ తో కలిసి ప్రారంభిస్తామన్నారు. మోత్కూర్ మున్సిపాలిటీ ని సుందరీకరణ గా తీర్చిదిద్దుతామన్నారు. మోత్కూరు, తిరుమలగిరి మున్సిపాలిటీలకు పబ్లిక్ హెల్త్ నిధులు నుంచి 15 కోట్ల రూపాయలు మంజూరైనట్లు తెలిపారు.ఈ నిధులతో అన్ని ప్రాంతాలకు సిసి రోడ్లు, ఇతర పనులకు ఉపయోగించుకోవచ్చని తెలిపారు.



అనంతరం మండలంలో కాంగ్రెస్ పార్టీ నుంచి గెలిచిన సర్పంచ్ అభ్యర్థులు కర్నె జ్యోతి (దాచారం), బీనువెంకటయ్య (అనాజిపురం), పైళ్ల నర్సిరెడ్డి (ముశిపట్ల), బండ రమ ( పాటిమట్ల ), జిట్ట సైదులు ( పొడిచెడు) లను శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు . ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు పైళ్లసోమిరెడ్డి , జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు గుర్రం లక్ష్మీ నర్సింహ్మారెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వంగాల సత్యనారాయణ, పట్టణ అధ్యక్షులు గుండగోని రామచంద్రు గౌడ్ , స్థానిక నాయకులు బయ్యని రాజు, పోలినేని స్వామి రాయుడు, కారుపోతుల శ్రీనివాస్, పల్లపు సమ్మయ్య సురేష్, సోషల్ మీడియా మండల, పట్టణ కన్వీనర్లు బందెల రవి, పాలోజు శేఖర చారి తదితరులు పాల్గొన్నారు.

## తోటి మిత్రునికి ఆర్థిక సహాయం



**నార్కట్ పల్లి, మేజర్ న్యూస్ :** నల్లగొండ జిల్లా నార్కట్ పల్లి మండలం బ్రాహ్మణ వెల్లంల గ్రామానికి చెందిన మానుపాటి రమేష్ అనారోగ్య కారణంతో మృతి చెందగా 2004- 2005 సంవత్సరానికి చెందిన 10వ తరగతి విద్యార్థులు రమేష్ కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయంగా 82,500, 50 కేజీల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో స్నేహితులు, నడిగోటి శ్రీనివాస్, గోపగోని పాపయ్య, దాసరి గోవర్ధన్, దేవా శిల్ప, సోమనబోయిన శ్రీశైలం, కోమటిరెడ్డి జలంధర్ రెడ్డి, ఎడ్ల అరవింద్ రెడ్డి, చిరుమర్తి శంకర్, ఎంపల్ల శేఖర్, వంగాల సుమలత, 50 కేజీల బియ్యం దాత మైల గోపాల్ కల్లూరు శంకర్, కోమటిరెడ్డి గీత, చిరుమర్తి లింగస్వామి, మహిళ నరసింహ, సుమతి, చెరుకుపల్లి రాణి, మున్వర్ పాషా, పాల్గొన్నారు.

## చింత మారయ్యకు నివాళులు

**నార్కట్ పల్లి, మేజర్ న్యూస్:**మండల పరిధిలోని జువ్వి గూడెం గ్రామ సర్పంచ్ చింత అనిల్ పెదనాన్న అకాల అకాల మరణంతో మృతి చెందగా ఆయన భౌతిక కాయానికి కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు బత్తుల ఊశయ్య ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సూరకంటి జాన్ రెడ్డి, వార్డు మెంబర్ అలుగుబెల్లి రవీందర్ రెడ్డి, సాయి రెడ్డి, కోనేటి వెంకన్న, పులిగిల్లరవి, చింత నరసింహ, జాని పాల్గొన్నారు.

## ఉప సర్పంచుల ఎన్నిక

మోత్కూర్,మేజర్ న్యూస్బీ మండలంలోని 10 గ్రామ పంచాయతీల ఉప సర్పంచ్ ఎన్నిక గురువారం ప్రశాంతంగా కొనసాగింది. వివిధ గ్రామాల ఉప సర్పంచులు పనకబండ రాదారపు మల్లేశం (బిజెపి), రాగిబావి పానుగళ్ల లక్ష్మీ, రమేష్ ( సిపిఎం), ముశిపట్ల నోముల అంజయ్య (కాంగ్రెస్ ), దత్తప్ప గుడెం ఇటికాల ఎల్లమ్మ (కాంగ్రెస్ ),పొడిచేడు బండ పెద్ద లింగయ్య (కాంగ్రెస్), దాచారం భీమనబోయిన అవిలయ్య (కాంగ్రెస్), సదర్శాపురం తీగల వినోద్ (కాంగ్రెస్ రెబల్ ), అనాజీపురం గోరుపల్లి శ్రీనివాస్ రెడ్డి (కాంగ్రెస్), పాటిమట్ల దండబోయిన సత్తయ్య, పాలడుగు దడిపల్లి సైదులు (కాంగ్రెస్ ) ఎన్నికైనట్లు అధికారులు తెలిపారు.ం

## మండల ప్రజలకు పోలీసు వారి హెచ్చరిక

గుర్రంపోడ్, మేజర్ న్యూస్: గ్రామ పంచాయతీ ఎలక్షన్లకు సంబంధించి సోషల్ మీడియాలో ఎవరినైనా వ్యక్తిగతంగా కించపరిచే విధంగా వ్యాఖ్యలు చేసిన వాట్సాప్ లో మెసేజ్లు కానీ స్టేటస్ కానీ పెట్టిన చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసు కొనబడతాయని ఎస్సైమధు హెచ్చరించారు.



## కవిడే మహేందర్‌కు సన్మానం



**యాదగిరిగుట్ట, మేజర్ న్యూస్:** యాదగిరిగుట్ట మండలం బహుపేట గ్రామ నూతన సర్పంచ్ గా బిఆర్ఎస్ పార్టీ నుండి ఎన్నికైన కవి డే మహేందర్ కు గురువారం కేటీఆర్ చేతుల మీదుగా సన్మానం జరిగింది. యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రమైన భువనగిరిలోని టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో టిఆర్ఎస్ పార్టీ నుండి నూతనంగా ఎన్నికైన సర్పంచ్లకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీమంత్రి జగదీశ్వర్ రెడ్డి, మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన చేతుల మీదుగా బహుపేట నూతన సర్పంచ్ గా టిఆర్ఎస్ పార్టీ నుండి ఎన్నికైన కవిడే మహేందర్ కు పూలమాలు, శాలువలతో ఘనంగా సన్మానించి జ్ఞాపకం అందజేశారు.

## గుండ్రపల్లి సర్పంచ్‌ని అభినందించిన మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి



**చండూర్, మేజర్ న్యూస్:**గుండ్రపల్లి గ్రామ సర్పంచుగా ఎన్నికైన ఉజ్జిని ఉష అనిల్ రావు గురువారం రోజు మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి నీ. హైదరాబాదులోని వారి నివాసంలో కలవడం జరిగింది అనంతరం టిఆర్ఎస్ సర్పంచ్ గా గెలుపొందడంతో .అభినందించిన మాజీ మంత్రి గుంతకండ్ల జగదీష్ రెడ్డి. రాబోయే రోజుల్లో టిఆర్ఎస్ పార్టీ ఎంపీటీసీ జడ్పిటిసి అధిక స్థానాలు గెలుపొందాలని తెలిపారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు యత్తపు మధుసూదన్ రావు. మాజీ జెడ్పిటిసి అన్నెపర్తి శేఖర్. బోడ శ్రీకాంత్ గౌడ్. వినోద్ రెడ్డి. ఉపేందర్. మధు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల్లో ఫలించిన త్రిముఖ వ్యూహం..

(మొదటి పేజీ తరువాయి)

ఎన్నికల నిర్వహణలో భాగంగా గత ఎన్నికల్లో నేరాలకు పాల్పడి ఉన్న వారిని సమస్యలు సృష్టించే అవకాశం ఉన్న వారిని రౌడీషీటర్ సస్పెక్ట్ షీటర్స్ ను జిల్లాలో 1488 మందిని బైండోవర్ చేశారు.

**ఎన్నికల్లో నిలిచిన అభ్యర్థులకు కౌన్సిలింగ్..**

గ్రామ పంచాయతీ ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థులకు ఎన్నికల కన్నా ముందే అభ్యర్థులకు అభ్యర్థి మద్దతుదారులకు అన్ని మండలాలలో పోలీసుల అధికారుల సమక్షంలో కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది. గెలిచిన అభ్యర్థి బాధ్యతగాను ఓడిన అభ్యర్థి మరో అవకాశం కోసంగానూ ఉండాలి తప్ప ప్రజల్లో విభేదాలు సృష్టించి వర్గ పోరుకు అవకాశం కల్పించవద్దు అని సూచించడం జరిగింది. ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తే అభ్యర్థిత్వాన్ని కోల్పోతారని వారికి కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది. గ్రామాల్లో ఓటర్ల మనసు గెలుచుకోవాలని ప్రలోభాలకు భయభ్రాంతులకు గురి చేయకుండా ఎన్నికల సంఘం ఇచ్చిన సమయంలో, చూపిన నిబంధనల మేరకు ప్రచారం చేసుకోవాలని వివరించడం జరిగింది.

**కర్తవ్యదీక్షతో పని చేశాం: ఎస్పీ నరసింహ..**

గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణ కోసం పోలీస్ శాఖ ముందస్తుగా కసరత్తు చేసింది. ఎక్కడ కూడా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ ప్రజా భరోసా కార్యక్రమం ద్వారా ముందస్తుగా గ్రామాలలో చట్టాల గురించి, గ్రామ చరిత్ర గురించి, శిక్షణ అమలు గురించి వివరించాం, పోలీస్ సిబ్బంది నిరంతరం ఎన్నికల నిర్వహణ కోసం కఠినంగా శ్రమించారు.పగలు రాత్రి ఎండ చలి వాన అనే తేడా లేకుండా గ్రామ గ్రామాలు తిరుగుతూ ప్రజలకు పోలీస్ శాఖ అత్యంత చేరువ చేసి పనిచేశారు. ఎన్నికల నియమావళి ఉల్లంఘించకుండా ప్రజలకు ముందస్తుగానే వివరించడం జరిగింది. జిల్లా పోలీస్ శాఖ విస్తృత అవగాహన కార్యక్రమాల వల్ల ప్రజల్లో మార్పు వచ్చింది. ఈ మార్పే ప్రశాంత ఎన్నికల నిర్వహణకు మార్గమయింది. ఎన్నికల నిర్వహణలో జిల్లా పోలీస్ శాఖ బాధ్యతగా, కర్తవ్యదీక్షతో పనిచేసింది. సూర్యాపేట జిల్లాలో మూడు విడతల్లో 23 మండలాల్లో జరిగిన ఎన్నికలకు పోలీస్ సిబ్బంది ఒక జట్టుగా సమన్వయంతో పనిచేశారు. సిబ్బంది ప్రతి ఒక్కరికి అభినందనలు తెలుపుతున్నాను. అలాగే సహకరించిన ఇతర శాఖల అధికారులు, ఓటర్లకు పోలీస్ శాఖ తరపున ధన్యవాదాలు తెలుపుతున్నాను.

## బీజేపీ కార్యాలయం ముట్టడి

(మొదటి పేజీ తరువాయి)

తరలించారు.ఈ ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ బోడ స్వామి,మాజీ ఎంపీపీ చామల శ్రీనివాస్,మాజీ జెడ్పిటిసి మరల చంద్రారెడ్డి, కాశిరెడ్డి నరేష్,ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షుడు అంబటి సోమన్న,చిరూమర్రి కృష్ణయ్య, కన్నారావు,పోకల దేవదాసు, గాజుల శ్రీనివాస్ చిలుకూరి బాలు,ముంతాజ్ అలీ,ఎండీ ఆరిఫ్ మల్లేష్ గౌడ్,రాజేందర్ రెడ్డి బట్టు జగన్ యాదవ్,పారిజాత సుజాత,ఏసు పాదం లక్ష్మీనారాయణ,సుధాకర్ ముదిరాజ్,ముచ్చపోతుల శ్రీనివాసులు, బొల్లం ఎంకన్న, ఆరెళ్ళ సైదులు,వివిధ మండల పార్టీ అధ్యక్షులు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మాజీ కౌన్సిలర్లు,యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ ఎస్‌యుఐ, ఐఎన్‌టియుసి,సేవాదళ్,మహిళా కాంగ్రెస్,ఎస్సీ,ఎస్టీ, మైనార్టీ,సేవాదళ్ సర్పంచులు,ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొనారు.

## గ్రామంలో అవినీతి రహిత పరిపాలన అందిస్తా



**చౌటుప్పల్, మేజర్ న్యూస్ :**పెద్దకొండూరు గ్రామంలో అవినీతి రహిత పరిపాలన అందిస్తానని, నిరంతరం గ్రామఅభివృద్ధికి కృషి చేస్తానని సర్పంచ్ గుండెబోయిన శిరీష -ఇస్తారి యాదవ్ అన్నారు.తనపై విశ్వాసం ఉంచి గ్రామ సర్పంచిగా 428 ఓట్ల మెజారిటీతో ఎన్నుకున్న పెద్దకొండూరు గ్రామపంచాయతీ ప్రజలందరికి సర్పంచ్ గుండెబోయిన శిరీష-ఇస్తారీ యాదవ్ కృతజ్ఞతలు తెలిపారు.ఆమె మాట్లాడుతూ..ఇచ్చిన హామీలను అమలు చేస్తానని తెలిపారు. నేను గ్రామపంచాయతీలో ప్రజలందరిని పార్టీలకతీతంగా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని అన్నారు.తనకు ఓటు వేసి సర్పంచి గెలిపించిన గ్రామ ప్రజలకు, నాయకులకు, కార్యకర్తలకు ధన్యవాదములు తెలిపారు.పెద్దకొండూరు గ్రామపంచాయతీ ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని దుర్వినియోగం చేయకుండా గ్రామ అభివృద్ధికి ప్రజల సంక్షేమానికి శక్తివంచన లేకుండా పాటుపడి గ్రామస్తుల రుణం తీర్చుకుంటానని తెలిపారు.

# పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే ఆరోగ్యకరమైన జీవితం సాధ్యం

## మున్సిపల్ కమిషనర్ సిహెచ్ హన్మంతరెడ్డి




**సూర్యాపేట, మేజర్ న్యూస్ః** ప్రజలు తమ ఇంటి పరిసరాలు, పని చేసే ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకుంటేనే ఆరోగ్యకరమైన జీవితం పొందగలుగుతారని మున్సిపల్ కమిషనర్ సిహెచ్ హనుమంత్ రెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహించిన శ్రమదాన కార్యక్రమంలో ఆయన విద్యార్థినిలతో కలిసి పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, పరిశుభ్రత కేవలం మున్సిపాలిటీ బాధ్యత మాత్రమే కాదని, ప్రతి పౌరుడు, ప్రతి విద్యార్థి తన వంతు బాధ్యతగా భావించి స్వచ్ఛతను పాటించాలన్నారు. ఘన వ్యర్థాల నిర్వహణపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ, తడి చెత్త, పొడి చెత్తను వేరుచేయడం, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, పరిసరాల్లో చెత్త నిల్వ లేకుండా చూసుకోవడం వంటి అంశాలు వివరించారు. పరిశుభ్రమైన వాతావరణం ఉంటేనే దోమల ద్వారా వ్యాపించే వ్యాధులు, కాలానుగుణ జ్వరాలు నివారించవచ్చని సూచించారు. విద్యార్థులు చదువుతో పాటు సామాజిక బాధ్యతను కూడా అలవర్చుకోవాలని, కళాశాలలు స్వచ్ఛతకు ఆదర్శంగా నిలవాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం విద్యార్థులు, అధ్యాపకులు, మున్సిపల్ సిబ్బందితో కలిసి కళాశాల ప్రాంగణంలో శ్రమదానం చేసి చెత్తను తొలగించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శైలజ, సానిటరీ ఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, యేనేపల్లి యాదగిరి, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ శివప్రసాద్, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొని స్వచ్ఛత కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. పరిశుభ్రత ద్వారా ఆరోగ్యం, క్రమశిక్షణ, బాధ్యతా భావం పెరుగుతాయని అధికారులు పేర్కొన్నారు.

## సాయిబాబా ఆలయంలో అన్నదానం



**కోదాడ, మేజర్ న్యూస్ః** బిజెపి సీనియర్ నాయకులు కనగాల వెంకటరామయ్య కూతురు అమెరికాలో స్థిరపడ్డ ఎన్నారై ధరణి ఆర్థిక సహకారంతో కోదాడ మున్సిపాలిటీ పరిధిలోని తమ్మర గ్రామంలో ఉన్న సాయిబాబా దేవాలయంలో గురువారం భక్తులకు అన్నదానాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఎన్ఆర్ఐ ధరణిని అభినందించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కనగాల వెంకటరామయ్య, నూనె సులోచన,కలగాల నారాయణ, మాజీ ఎంపీటీసీ అంబడి కర్ర శ్రీనివాస్, భవాని, బొల్లు శ్రీనివాస్, కామేశ్వరరావు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ అభివృద్ధికి అంకితభావంతో పనిచేయాలి



**మిర్యాలగూడ, మేజర్ న్యూస్:** అక్షరక్రమంలోముందున్నఆమనగల్లు ఉమ్మడి గ్రామపంచాయతీని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శ గ్రామ పంచాయితీగా తీర్చిదిద్దాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి కోరారు. గురువారం వేములపల్లి మండలం ఆమనగల్లు, లక్ష్మీదేవిగూడెం గ్రామపంచాయతీ సర్పంచులుగా విజయం సాధించిన పిల్లల సందీప్, ఎల్లికట్టే భరత్ కుమార్ లు గురువారం మిర్యాల గూడ ఎమ్మెల్యే క్యాంపులో ఎమ్మెల్యే బిఎల్ఆర్ నుమర్యాదపరంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచులు పిల్లల సందీప్ ,ఎల్లికట్టే భరత్ కుమార్ లను శాలువా కప్పి సన్మానించి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే బిఎల్ఆర్, మాట్లాడు తూ ఆమనగల్లు లక్ష్మీదేవిగూడెం గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని నూటికి నూరు శాతం అమలు చేసేందుకు కృషి చేయాలని కోరారు. గ్రామపంచాయతీల అభివృద్ధికి ప్రజల సంక్షేమానికి అవసరమైన నిధులు సంక్షేమ పథకాలు అందించేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు.

## గ్రామ ప్రజలకు అందుబాటులో ఉండి అభివృద్ధికి కృషి చేస్తా



**మిర్యాలగూడ, మేజర్ న్యూస్:** గ్రామ పంచాయతీ ప్రజలు భారత రాష్ట్ర సమితి నాయకులు కార్యకర్తలు తనపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఎల్లవేళలా ప్రజలకుఅందుబాటులో ఉంటూ గ్రామఅభివృద్ధికి తనవంతు కృషిచేస్తానని ఇసుక బావిగూడెం గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ వల్లపుదాసు సంధ్యచంద్రశేఖర్ అన్నారు. గురువారం స్థానికంగా మాట్లాడుతూ తమపై నమ్మకంతో వార్డు సభ్యురాలుగా పోటీ చేసే అవకాశం కల్పించిన బిఆర్ఎస్ నాయకులకు ఆదరించి ఆశీర్వదించి వార్డు సభ్యురాలిగా గెలుపొందిన వార్డు సభ్యులకు ఉప సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యేందుకు సహకరించిన గ్రామపంచాయతీ వార్డు సభ్యులకు పేరు పేరునా కృతజ్ఞతలుతెలిపారు. గ్రామపంచాయతీ అభివృద్ధికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న నిధులను సక్రమంగా వినియోగించి గ్రామపంచాయతీలో ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు.

## పిట్టలగూడెం గ్రామ సర్పంచ్‌గా సూదిని సునీత జగదీశ్వర్ రెడ్డి






**గుర్రంపోడ్, మేజర్ న్యూస్ః** గుర్రంపోడ్ మండలం పిట్టలగూడెం లో జరిగిన 3 వ దశ ఎన్నికల్లో పిట్టలగూడెం గ్రామ పంచాయతీ సర్పంచ్ గా సూదిని సునీత జగదీశ్వర్ రెడ్డి ఎన్నికయ్యారు. గురువారం రోజున తన స్వగృహంలో సర్పంచ్ సూదిని సునీత జగదీశ్వర్ రెడ్డి, ఉప సర్పంచ్ వార్డ్ మెంబర్లను గ్రామ యువత పోలే దుర్గాప్రసాద్, పోలే రవీందర్,పాలడుగు శ్రీధర్, గ్యార శివకుమార్, పాలడుగు చిరంజీవి సన్మానించారు. ఈసందర్భంగా సునీత మాట్లాడుతూ నన్ను గెలిపించిన ప్రజలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ పంచాయతీని మరింత అభివృద్ధి ప్రథలో నడిపిస్తా,గ్రామ ప్రజలకు ఎల్లప్పుడూ నా వంతుగా నేను సహాయం చేస్తా అని చెప్పారు.

## స్వర్ణ గిరి దివ్య క్షేత్రంలో స్వామివారికి తిరుప్పావడ



**భువనగిరి ప్రతినిధి, మేజర్ న్యూస్ః** స్వర్ణగిరిలో శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దివ్య క్షేత్రంలో సకల ప్రాణికోటికి ఆహార కొరత లేకుండా ఉండడం స్వామి వారికి జరిపే అన్నకుటోత్సవాన్నే తిరుప్పావడ అంటారు ప్రతి గురువారం నైవేద్య సమయంలో తిరుప్పావడ జరుగుతుంది అప్పుడు సుమారు 450 కిలోల అన్నప్రసాదాన్ని లడ్డు వడ తదితర పిండి వంటలను శ్రీవారికి నైవేద్యం చేస్తారు వేద మంత్రోచ్ఛరణలతో అర్పించి కర్పూర మంగళహారతులు సమర్పిస్తారు గురువారం కూడా స్వామివారి నిత్య కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించి స్వామివారి కళ్యాణి పలువురు ప్రముఖులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కల్యాణాన్ని కనులారా తిలకించారు.

## బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన సర్పంచ్



**భువనగిరి ప్రతినిధి, మేజర్ న్యూస్ః** మండల పరిధిలోని హనుమాపురం గ్రామ బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ నాగపురి సువర్ణ కృష్ణ ముదిరాజ్ గురువారం భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు వారికి ఎమ్మెల్యే పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను చూసి కాంగ్రెస్ పార్టీలో చేరామని గ్రామ అభివృద్ధి దృష్టిలో పెట్టుకొని గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని స్థానిక ఎమ్మెల్యే సహకారంతో హనుమాపురం గ్రామాన్ని అభివృద్ధి చేసుకుందామని ఈ సందర్భంగా తెలిపారు.

## స్థానిక ఎమ్మెల్యేను కలిసిన నూతన సర్పంచ్



**అడ్డగూడూర్,మేజర్ న్యూస్ః** యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూర్ మండల పరిధిలోని లక్ష్మీదేవికాల్వతో పాటు పలు గ్రామాలలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు గురువారం ధర్మారం గ్రామంలోని ఎమ్మెల్యే నివాసంలో ఎమ్మెల్యే మందుల సామేలును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం గ్రామలను అభివృద్ధి చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రధాన లక్ష్యం అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వల్లంభట్ల పూర్ణచందర్ రావు, సర్పంచ్ వల్లంభట్ల రమాదేవి, ఉపసర్పంచ్ కంబాల వీరయ్య, వార్డు సభ్యులు పర్రెపాటి ముత్తిలింగం, పొన్నాల లక్ష్మి, కేసారపు సునీత, చిగుళ్ల గంగరాజు, ఆకుల రేణుక, సీనియర్ నాయకులు రవీందర్ రావు, మాజీ ఉపసర్పంచ్ గంగరాజు, మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అంజమ్మ, బొమ్మగాని లక్ష్మయ్య, పనుమటి అంజయ్య, దామెర్ల వీరయ్య, దామెర్ల పిచ్చయ్య, కేసారపు ఆంజనేయులు, మాధ వెంకన్న, బండి బిక్షం, పోలేపోయిన మల్లయ్య, బండి నాగరాజు, ఆకుల శ్రీరాములు,యూత్ కాంగ్రెస్ నాయకులు సతీష్, వీరేష్, బండి నర్సయ్య, శంకర్, పాండు, కన్నెబోయిన శంకర్, ప్రశాంత్, రత్నాకర్, సుధీర్, సురేష్, ప్రవీణ్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# భారతదేశంలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న నరేంద్ర మోడీ

## బీజేపీ ప్రభుత్వానికి సరైన బుద్ధి చెప్తాం
## జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బీర్ల ఐలయ్య

**భువనగిరి ప్రతినిధి, మేజర్ న్యూస్:** కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ పై లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పై నేషనల్ హెరాల్డ్ కేసులో గత పదేళ్లుగా కేంద్రంలో బిజెపి ప్రభుత్వం చేస్తున్న అరాచకాలపై అక్రమాలపై తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ పిలుపుమేరకు గురువారం యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో బాబు జగ్జీవన్ రామ్ చౌరస్తాలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆలేరు శాసనసభ్యులు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించి నిరసన కార్యక్రమం చేపట్టి బిజెపి కార్యాలయం ముట్టడికి బయలుదేరే సందర్భంలో పోలీసులు అక్రమ అరెస్టులు చేసి యాదగిరిగుట్ట పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగింది. ఈ సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆలేరు శాసనసభ్యులు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య మాట్లాడుతూ భారతదేశంలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసి భారతదేశానికి స్వాతంత్రం తెచ్చి ప్రాణ త్యాగాలు చేసి దేశంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడుతున్న గాంధీ కుటుంబాన్ని దోషులుగా చిత్రీకరించడానికి నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వం ఈడి సిబిఐ ఈసీని అడ్డుపెట్టుకొని ఈదేశం కోసం ప్రాణ త్యాగం చేసిన కుటుంబ సభ్యులైన సోనియా గాంధీ ని రాహుల్ గాంధీ ని నేషనల్ హెరాల్డ్ కేసులో చార్జి షీట్ వేయడాన్ని చాలా దురదృష్టకరం. రాబోయే రోజుల్లో నరేంద్ర మోడీకి బిజెపి కేంద్ర ప్రభుత్వానికి దేశ ప్రజలంతా సరైన బుద్ధి చెప్తారని గాంధీ కుటుంబం దేశం కోసం ప్రాణ త్యాగాలు చేసి దేశం కోసం సర్వత్యాగాలు చేసి కుటుంబాన్ని ఈరకంగా మీచేతిలోకి రాజ్యాంగాన్ని తీసుకొని మీ చేతిలోకి ఈడి, ఈసి, సిబిఐ ప్రజాస్వామ్య పద్ధతిలో చట్టాలను అమలు చేసే వాళ్లను మీ చేతిలో పెట్టుకొని గాంధీ కుటుంబాన్ని బదనాం చేయడం కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన



రాజ్యాంగాన్ని అమలు చేయాలి ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని, సోనియా గాంధీ, లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పోరాడుతూ ఉంటే బిజెపి ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలో భాగంగా గత పది ఏళ్ల నుండి నేషనల్ హెరాల్డ్ కేసును అడ్డుపెట్టుకొని ఈ విధమైన చర్యలు చేస్తే భారతదేశంలో ఉన్న పౌరులందరూ వ్యతిరేకిస్తున్నారన్నారు. నరేంద్ర మోడీ వచ్చిన తర్వాత నిరుద్యోగం పెరిగిపోతూ సామాన్య ప్రజలకు నిత్యావసర సరుకులు ధరలు విపరీతంగా పెరిగిపోతున్నాయన్నారు. మతాన్ని అడ్డుపెట్టుకొని, కులాన్ని అడ్డు ఎట్టుకొని మోడీ ప్రజాస్వామ్యాన్ని కూని చేస్తున్నారు. ఈరోజు దేశవ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణులు చేస్తున్న ధర్నాలో భాగంగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశానుసారం యాదాద్రి భువనగిరి జిల్లాలో బిజెపి కార్యాలయం ముట్టడి చేస్తాం అన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్ బర్రె జహంగీర్ తంగేళ్లపల్లి రవికుమార్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు కూర వెంకటేష్ పడిగెల ప్రదీప్ ఈరపాక నరసింహ దర్గాయి హరిప్రసాద్ పిట్టల బాలరాజ్ శివకుమార్ రాచమల్ల రమేష్ మంచి కంటి కృష్ణమూర్తి బీస్కుంట్ల సత్యనారాయణ చిన్నగారి బాలరాజ్ పాల్గొన్నారు.

## డాక్టరేట్ పట్టా పొందిన సాలి ధనావత్



**భువనగిరి ప్రతినిధి, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని సూరేపల్లి గ్రామ ఆకు తోట బావి తండాకు చెందిన సాలి దనావత్ , ఉస్మానియా విశ్వవిద్యాలయం వారి గౌరవ డాక్టరేట్ పట్టాను సాధించారు. సాలి దనావత్ "బంజారా మౌఖిక సాహిత్యం" లో విస్తృతమైన పరిశోధన చేసినందుకు గాను ప్రతిష్టాత్మక డాక్టరేట్ (పి హెచ్ డి) పట్టాను ఉస్మానియా విశ్వవిద్యాలయం పరీక్షల విభాగం అధికారికంగా ప్రకటించింది. యునివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ ఏలె విజయలక్ష్మి పర్యవేక్షణలో సాలి దనావత్" యాదాద్రి జిల్లా బంజారా మౌఖిక కథలు సమగ్ర అధ్యాయనం" అనే అంశంపై పరిశోధన చేశారు. తనను శిష్య వాత్సల్యం తో ప్రోత్సహించిన ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగు శాఖ ఆచార్యులు కాశీం, ఆచార్యులు కమలాకర శర్మ, ఆచార్యులు సూర్య ధనంజయ్, డాక్టర్ ఎస్ రఘు లకు సాలి ధనావత్ ధన్యవాదములు తెలిపారు. డాక్టరేట్ సాధించడానికి తన భర్త కెతావత్ మురళి నాయక్, అత్తమ్మ కేతావత్ చాయమ్మ, మామయ్య నర్సింహ లకు ప్రత్యేకమైన ధన్యవాదములు తెలిపారు. సాలి దనావత్, డాక్టరేట్ పట్టా సర్టిఫికెట్ పొందిన సందర్భంగా ఉస్మానియా యునివర్సిటీ అధ్యాపకులు, సాలి ధనావత్ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు అభినందలు తెలియజేశారు

## పెద్ద దేవులపల్లి సర్పంచ్‌కు సన్మానం



**త్రిపురారం, మేజర్ న్యూస్:** త్రిపురారం మండలం పెద్ద దేవులపల్లి గ్రామ సర్పంచ్ గుండె బోయిన వెంకటేశ్వర్లు మరియు ఇరిగి మహేష్ లను గురు వారం త్రిపురారం మండలం బి ఆర్ ఎస్ మాజీ అధ్యక్షులు త్రిపురారం మాజీ అనుముల శ్రీనివాస్ రెడ్డి, బి ఆర్ ఎస్ జిల్లా నాయకులు గుండె బోయిన కోటేష్ యాదవ్ శాలువా కప్పి సన్మానించారు. వారి వెంట త్రిపురారం బిఆర్ఎస్ బిసి సెల్ అధ్యక్షుడు వార్డు సభ్యులు చింతకాయల యాదయ్య, నగిరి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్‌ని అభినందించిన ఎమ్మెల్యే



**మిర్యాలగూడ, మేజర్ న్యూస్:** మిర్యాలగూడ నియోజకవర్గం మాడుగులపల్లి మండలం ఇసుకబావిగూడెంగ్రామపంచాయతీ సర్పంచ్ గా విజయం సాధించిన కల్లూరి అనిత వెంకట్ రెడ్డి దంపతులను మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల.లక్ష్మారెడ్డిఅభినందించారు. గ్రామపంచాయతీ సర్పంచ్ గా ఎన్నికైన కల్లూరి అనిత వెంకట్ రెడ్డి మిర్యాలగూడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బిఎల్ఆర్ ను మర్యాదపూర్వకంగా కలిసి గ్రామ ప్రజల సమస్యల పరిష్కారంతోపాటు గ్రామ అభివృద్ధికి నిధులు కేటాయిం పు విషయంలో ప్రత్యేక దృష్టి పెట్టాలని సర్పంచ్ ఎమ్మెల్యేలు కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామపంచాయతీ ప్రజలు తమపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రతిక్షణం అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలను పరిష్కరించుకుంటూ రాజకీయాలకుఅతీతంగా గ్రామాభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని కోరారు.

## జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలి



భువనగిరి ప్రతినిధి, మేజర్ న్యూస్:జర్నలిస్టు సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ జర్నలిస్టు యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మహమ్మద్ షానూర్ బాబా అన్నారు. జిల్లాకేంద్రం లోని ఎస్ వి హొటల్ కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన సమావేశంలో పాల్గొని మాట్లాడుతూఇండ్ల స్థలాల సమస్యలు, కార్పొరేట్ హాస్పిటల్ లో హెల్త్ కార్డులు చెల్లకపోవడం, జర్నలిస్టుల పై దాడులు పెరగడం, అర్హులైన అందరికీ అందరికీ అక్రీడేషన్ కార్డులు కల్పించాలని,50సంవత్సరాలు పైబడిన జర్నలిస్టులకు పింఛన్ సౌకర్యం కల్పించాలని, ప్రతి జర్నలిస్టులకు హెల్త్ ఇన్సూరెన్స్ కల్పించాలని కోరారు. కార్యక్రమంలో టి జె యు జిల్లా ప్రధాన కార్యదర్శి గోపరాజు వెంకన్న, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎం డి. ఫసిఓద్దీన్, జిల్లా ఉపాధ్యక్షులు కదిర్, రెహమాన్ పాల్గొన్నారు.

## వాల్ పోస్టర్లు, ఆహ్వాన పత్రాలు ఆవిష్కరణ



**యాదగిరి కొండ, మేజర్ న్యూస్:** ఈ దేవస్థానం నందు డిసెంబర్ 30 న నిర్వహింపబడు ముక్కోటి ఏకాదశి, అధ్యయనోత్సవాలు సందర్భంగా గురు వారం రోజు ప్రధాన ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం బ్రోచర్లు, పాంప్లెట్లు, వాల్ పోస్టర్లు, ఆహ్వాన పత్రములు కార్యనిర్వహణాధికారి, అనువంశిక ధర్మకర్త ఆవిష్కరించినారు. ఈ కార్యక్రమములో ఆలయ ప్రధాన అర్చకులు,అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆవిష్కరించిన ప్రచార పత్రాలలో ముక్కోటి ఏకాదశి, అధ్యయనోత్సవాల పూర్తి కార్యక్రమ వివరాలు, తేదీలు, ఏర్పాట్లు భక్తుల అవగాహనార్థం పొందుపరచబడినవి. అదే విధంగాధర్మ ప్రచారములో భాగముగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని వివిధ ప్రాంతాలలో నిర్దిష్ట తేదీలలో శ్రీ స్వామివారి కళ్యాణం వైభవోపేతముగా నిర్వహించబడనున్న విషయం ఈ ప్రచార సామగ్రిలో పొందుపరచబడినదని తెలియజేయబడింది. అంతేకాక, ప్రధాన ఆలయంలో ప్రత్యేక పూజల అనంతరం డిసెంబర్‌మాసానికి సంబంధించిన మాసపత్రికను కూడా ఆవిష్కరించడమైనది.

## ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు



**కోదాడ, మేజర్ న్యూస్:** కోదాడ లోని కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాల లో గురువారం ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సువార్త చర్చి పాస్టర్ రవి కుమార్ పాల్గొని విద్యార్థి నులకు దైవ సందేశం ఇచ్చారు. ప్రేమకు ప్రతి రూపం యేసు ప్రభువని, అందరు యేసు ప్రభువు సందేశాన్ని పాటించాలని, శాంతి మార్గాన్ని ఆచరించాలన్నారు, ఇతరులపై ప్రేమ, జాలి, కరుణ, చూపించాలని, సోదర భావంతో కలిసి మెలిసి జీవించాలన్నారు, అనంతరం విద్యార్థినులతో కలసి కేక్ కట్ చేసి ముందస్తు క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థినులు ఆలపించిన భక్తి గీతాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమం లో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పెరుమాళ్ళపల్లి గాంధీ, డైరెక్టర్ డాక్టర్ నాగార్జున రావు, అధ్యాపకులు , నరసింహ రావు, నాగరాజు,లక్ష్మణ్, అరుణ, ఝాన్సీ, సంధ్య, కళ్యాణి, కిరణ్ కుమార్, వెంకట రత్నం, ప్రత్యుష, విద్యార్థి నులు పాల్గొన్నారు.

## ఆలయంలో నిత్యారాధనలు



**యాదగిరి కొండ, మేజర్ న్యూస్:** యాదగిరి పుణ్యక్షేత్రంలో గురువారం పంచనారసింహులను ఆరాధిస్తూ చేపట్టిన నిత్య పూజలు ఆలయ ఆచారంగా కొనసాగాయి. వేకువ జామున సుప్రభాతం చేపట్టిన పూజారులు గర్భాలయ ద్వారాలను తెరచి మూలవరులను హారతినిచ్చి కొలిచారు. పాలతో నిజాభిషేకం నిర్వహించాక, తులసి పత్రాలతో అర్చన చేపట్టారు. మహా ముఖమండపంలో అష్టోత్తరం, సువర్ణ పుష్పార్చన క్రతువులు కొనసాగించారు. ఉగ్ర నరహరిని శాంతింప జేసేందుకు శ్రీ సుదర్శన నా రసింహ హోమం నిర్వహించారు. లోక కళ్యాణార్థమై శ్రీ లక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం ఆలయ ఆచారంగా చేపట్టారు. గజవాహనంపై సేవా పర్వాన్ని నిర్వహించారు. సాయంత్రం అలంకార జోడు సేవలు మంగళ వాయిద్యాలు, మంత్ర పటణాలతో మాడవీధులలో ఊరేగించారు. రాత్రి గర్భాలయంలోని స్వయంభూలను కొలుస్తూ ప్రత్యేక ఆరాధన జరిపారు. దర్బారు సేవోత్సవంలో నిత్య ఆదాయం వెల్లడించారు.

# ఆసరా పెన్షన్లను వెంటనే విడుదల చేయాలి

**తిరుమలగిరి మేజర్ న్యూస్:** అర్హులైన ప్రతి ఒక్కరికి ఆసరా పెన్షన్లను వెంటనే విడుదల చేయాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ తుంగతుర్తి డివిజన్ కార్యదర్శి పేర్ల నాగయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం తిరుమలగిరి మున్సిపల్ కార్యాలయంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ తుంగతుర్తి డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ధర్నాను నిర్వహించి, మున్సిపల్ కమిషనర్ మున్వర్ అలీకి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా కామ్రేడ్ పేర్ల నాగయ్య మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చే ముందు ప్రజలకు అనేక రకాల వాగ్దానాలు చేసిందని, వికలాంగులకు,వృద్ధులకు, ఒంటరి మహిళలు తదితరులకు తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే కొత్త పెన్షన్లు విడుదల చేయడంతో పాటు, గతము కంటే ఎక్కువగా పెన్షన్లను అందిస్తామని వాగ్దానం చేసి ఎన్నికల్లో గెలిచారు. అధికారం చేపట్టి రెండు సంవత్సరాలు దాటినా, నేటి వరకు ఒక్క పెన్షన్ కూడా మంజూరు చేయలేదని, వికలాంగులకు వృద్ధులకు అదనంగా ఇస్తామన్న పెన్షన్ను ఈరోజు వరకు ఎందుకు విడుదల చేయలేదో చెప్పాలని డిమాండ్ చేసినారు. అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేస్తామని వాగ్దానం చేసిన ప్రభుత్వానికి, ఎలాంటి ఆసరాలేని ఈ పెన్షన్ దారులు ఎందుకు గుర్తుకు రావడం లేదని ఆయన ఆవేదన చెందారు. ఏళ్ల తరబడి కొత్త పెన్షన్లు మంజూరు కాకపోవడంతో కుటుంబాలు గడవక దయనీయ పరిస్థితిలో ఉన్నారని ఆయన అన్నారు. అందుకని ప్రభుత్వం వెంటనే కొత్త పెన్షన్లు మంజూరు



చేయాలని, తమ ప్రభుత్వం ఇస్తానన్న పెన్షన్ మొత్తాన్ని వెంటనే విడుదల చేయాలని, లేనియెడల భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎం డి జానీ బేగం, చాగంటి నరసక్క, దాసరి లక్ష్మి, బొడ్డుపల్లి యాదయ్య, ఎంకోజు శంకరయ్య, ఓర్సు బాలయ్య, బొజ్జ ఎల్లయ్య, ముద్దంగుల నరసింహ, ఎల్లంల శశిరేఖ, కొంచెం లలిత, యాట ఉమ తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీ పై ప్రజల ఆరాధన చూడలేక కక్షపూరిత కేసులు..



**సూర్యాపేట, మేజర్ న్యూస్:** రాజకీయపరంగా రాహుల్ గాంధీ పై ప్రజల ఆరాధన చూడలేక కక్షపూరిత కేసులు బనాయిస్తున్నారని డిసిసి అధ్యక్షులు గుడిపాటి నర్సయ్య అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలో ఏఐసీసీ పిలుపు మేరకునేషనల్ హెరాల్డ్ కేసులో కాంగ్రెస్ నేతలు సోనియా, రాహుల్ గాంధీలపై బిజెపి,ఈడీ వేధింపులు కక్షపూరితంగా ఛార్జిషీట్ లో పేర్ల నమోదును ఖండిస్తూ నిరసనగా సూర్యాపేట జిల్లా బిజెపి కార్యాలయం ముందు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు..మోదీ ప్రభుత్వం చట్టం అతిక్రమించి కాంగ్రెస్ నేతలపై కేసులు పెట్టి, రాజకీయ దృష్టికోణంలో వారిని లక్ష్యంగా చేసుకున్నారని విమర్శించారు. నేషనల్ హెరాల్డ్ కేసులో రాజకీయ కక్షతోనే కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీలపై ఈడీ తప్పుడు కేసు నమోదు చేసినట్టు ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన పత్రికలో తాము పెట్టుబడులు పెడితే మనీలాండరింగ్ ఎలా అవుతుందని ఆయన ప్రశ్నించారు. బీసీ రిజర్వేషన్ల అమలు, ఎస్సీ వర్గీకరణ బిల్లుల ఆమోదంతో కాంగ్రెస్, రాహుల్‌గాంధీకి వచ్చిన ప్రజాదరణ చూసి తట్టుకోలేకే ఈడీ చార్జిషీట్‌లో కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా, రాహుల్ పేర్లను మోదీ ప్రభుత్వం నమోదు చేయించి డైవర్షన్ పాలిట్రిక్స్‌కు పాల్పడుతోందని విమర్శించారు. నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియా, రాహుల్‌గాంధీల పేర్లను ఈడీ చార్జిషీట్‌లో నమోదు చేయడాన్ని నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయం నుండి భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయం వరకు బైకులపై నిరసన ర్యాలీ, ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిపిసీసీ ప్రధాన కార్యదర్శి చకిలం రాజేశ్వర్ రావు, పట్టణ అధ్యక్షులు అంజాద్ అలీ,జిల్లా కాంగ్రెస్ మహిళ అధ్యక్షురాలు అనురాధ,యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఎలిమినేటి అభినయ్,మాజీ మునిసిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, ధరావత్ వీరన్న నాయక్, తంగేళ్ల కర్ణాకర్ రెడ్డి,వేములకొండ పద్మ, దివ్య, కుమ్మరి కుంట్ల వేణుగోపాల్, కొండపల్లి దిలీప్ రెడ్డి, అన్నమయ్య రాము,నాగుల వాసు, ఆలేటి మాణిక్యం,రుద్రంగి రవి, అబ్దుల్ రహీం,అయుబ్ ఖాన్, అక్కెనపల్లి జానయ్య, అనంత అనంతుల యాదగిరి, జహీర్, తన్వీర్, కుందమల్ల శేఖర్,మన్నెం మల్లేష్,కోల నాగరాజు,దారావత్ నాగు నాయక్,గద్దల శిరీష,ఉగ్గం బుచ్చిరాములు, చింత వెంకన్న పాల్గొన్నారు.

## ఒకరికొకరం సహాయం చేసుకుని గ్రామాలను అభివృద్ధి చేసుకుందాం



**మునుగోడు,మేజర్ న్యూస్:** ఒకరికొకరం సహాయం చేసుకుని గ్రామాలను అభివృద్ధి చేసుకుందాం అని కొంపల్లి సర్పంచ్ జీడిమడ్ల నిర్మల దశరథ,కొంపల్లి ఉప సర్పంచ్ వెదిరే విజేందర్ రెడ్డి,చీకటి మామిడి సర్పంచ్ జిడ్డిమడ్ల సైదులు అన్నారు. ఈ నెల 11 న నిర్వహించిన గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో వెదిరే పూలమ్మ ఫౌండేషన్ చైర్మన్ వెదిరే మేఘారెడ్డిప్యానెల్ లో కొంపల్లి గ్రామ సర్పంచ్ గా జీడిమడ్ల నిర్మల దశరథ,ఉప సర్పంచ్ గా వెదిరే విజేందర్ రెడ్డి లు ఘన విజయం సాధించిన సందర్భంగా గురువారం చీకటిమామిడి సర్పంచ్ జీడిమడ్ల సైదులు వారిని మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించి హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా చీకటిమామిడి సర్పంచ్ గా ఘన విజయం సాధించిన జీడిమడ్ల సైదులును కొంపల్లి సర్పంచ్ జీడమడ్ల నిర్మల దశరథ, ఉప సర్పంచ్ వెదిరే విజేందర్‌రెడ్డిలు శాలువాతో ఘనంగా సన్మానించి హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలభివృద్ధి కోసం ప్రజలకు ఎల్లవేళల అందుబాటులో ఉండే విధంగా కృషి చేద్దామని చర్చించుకున్నారు. ఈ కార్యక్రమంలో జీడిమడ్ల మల్లయ్య, శంకు శంకర్,వడ్డేపల్లి దుర్గాప్రసాద్, శంకు యాదగిరి లు పాల్గొన్నారు.

## గొర్ల మంద పైకి దూసుకెళ్లిన గుర్తుతెలియని బొలెరో వాహనం..15గొర్రెలు మృతి



**హాలియా ,మేజర్ న్యూస్:** నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజకవర్గం ఆంధ్ర ప్రదేశ్ మాచర్ల ప్రాంతానికి చెందిన సీతా లచ్చయ్య యాదవ్, బొమ్ము కొండలు యాదవ మరి కొంతమంది యాదవులు గొర్ల మేపు కోసం ఈశ్వర్ నగర్ దగ్గరకు గొర్రెల మందలు రావటం జరిగినది. గొర్రెల మేపు కోసం తెల్లవారు జామున సుమారు 5 గంటల ప్రాంతంలో రోడ్డు వెంబడి మందని తోలుకొని పోవుచుం డగా పెద్దవూర వైపు నుండి గుర్తుతెలియని బొలెరో వాహనం స్పీడుగా వచ్చి గొర్రెల మంద మీదుగా వెల్లగా సుమారు 15 గొర్రెలు అక్కడి కక్కడే మృతి చెంది , మరొ 15 గొర్రెలకు కాళ్ళు విరగటం దెబ్బలు తగలడం జరిగినది, ఈ కార్యక్ర మంలో హాలియా యాదవ సంఘం నాయకులు హాలియా గొర్ల కాపరుల సం ఘం అధ్యక్షులు, నల్లగొండ జిల్లా యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు గౌని రాజా రమేష్ యాదవ్ , బూడిద గోవింద యాదవ్, తోడెందల రాజశేఖర్ యాదవ్ యాక్సిడెంట్ జరిగిన ప్రాంతానికి వెళ్లి గొర్ల కాపర్లతో మాట్లాడుతూ జరిగిన విషయాన్ని తెలుసుకొని గౌని రాజా రమేష్ యాదవ్ వెంటనే ఎస్ఐ కి ఫోన్ ద్వారా విషయం చెప్పి అట్టి వాహనంపై వెంటనే విచారణ చేసి వారికి తగు న్యాయం చేయవలసిందిగా కోరడం జరిగింది.

## గ్రామ ప్రజలకు రుణపడి ఉంటా



**నేరడుగొమ్ము,మేజర్ న్యూస్:** నేరడుగొమ్ము మండలంలోని పెద్దమునిగల్ గ్రామంలో బిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థి 81 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. తనపై నమ్మకంతో గ్రామ ప్రజలు సర్పంచ్ గా ఆశీర్వదించినందుకు, పెద్దమునిగల్ గ్రామ ప్రజలకు రుణపడి ఉంటానని, సర్పంచ్ అంబాలి రవీందర్ నాయక్ అన్నారు. గ్రామ అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తానని,ప్రభుత్వం నుండి వచ్చే ఫలాలను ప్రజలకు అందేలా చూస్తానని ఈ సందర్భంగా అన్నారు. కనీస మౌలిక సదుపాయాలను,గ్రామ అభివృద్ధికై సరియగు కార్యచరణను రూపుదిద్దడంలో కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## నూతన సర్పంచ్‌లకు ఘన సన్మానం



**మునుగోడు,మేజర్ న్యూస్:** మండలంలోని గంగోరిగూడెం, బీరెల్లిగూడెం గ్రామాల సర్పంచ్ లుగా గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఘన విజయం సాధించి ఎన్నికైన గంగోరిగూడెం గోపగోని పాపయ్య,బీరెల్లిగూడెం దాసరి గోవర్ధన్ లను 2004 2005 బ్యాచ్ కు చెందిన తన సహచర విద్యార్థులు గురువారం శాలువాలతో ఘనంగా సన్మానించి హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పన, సంక్షేమ పథకాల అమలులో పారదర్శకత పాటిస్తూ ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని సూచించారు. అనంతరం నూతన సర్పంచులు మాట్లాడుతూ, తమపై ఉంచిన విశ్వాసానికి కృతజ్ఞతలు తెలుపుతూ గ్రామ సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా నిరంతరం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నడిగోటి శ్రీనివాస్, కోమటిరెడ్డి జలంధర్ రెడ్డి, అరవింద్ రెడ్డి, శేఖర్, శంకర్ పాల్గొన్నారు.

## చిరుమర్తిలో బిఆర్ఎస్ విజయం

### సర్పంచ్ కూరెళ్ళ నాగమణి..ఉపసర్పంచ్ నాతాల కరుణాకర్ రెడ్డి





**మిర్యాలగూడ, మేజర్ న్యూస్:** మిర్యాలగూడ నియోజకవర్గం మాడ్గులపల్లి మండలంలోని చిరుమర్తి గ్రామపంచాయతీ లో జరిగిన ఎన్నికలలో 10 వార్డులకు గాను బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు 6 వార్డులలో విజయం సాధించారు .కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు నాలుగు వార్డులలో గెలుపొందారు. గ్రామపంచాయతీలో 1153 ఓటర్లకు గాను 1116 నంది ఓటర్లు ఎన్నికలలో పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి మోదుగు లలిత 525 ఓట్లను సాధించాగ బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి కూరెళ్ళ నాగమణి వెంకటాచారి 591 ఓట్లను సాధించి తన సమీప ప్రత్యర్థి రజిత పై 66 ఓట్ల ఆదిక్యంతో విజయం సాధించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కూరెళ్ళ నాగమణి వెంకటాచారి, ఉప సర్పంచ్ నాతో అలా కరుణాకర్ రెడ్డి లు మాట్లాడుతూ చిరుమర్తి గ్రామ పంచాయతీ ఎన్నికలలో తమ నుఆదరించి ఓటువేసి గెలిపించిన గ్రామపంచాయతీప్రజలకు వార్డు సభ్యులకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి గ్రామ పంచాయతీ సమగ్రాభివృద్ధికి సమన్వయంతో తమవంతు కృషి చేస్తామన్నారు. ఇంతటి విజయాన్ని అందించిన గ్రామ ప్రజలకు వార్డు సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

## మాస్టర్ డిగ్రీ పట్టా అందుకున్న రాకేష్ గౌడ్





**రామన్నపేట,మేజర్ న్యూస్:** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం బోగారం గ్రామానికి చెందిన తాజా మాజీ సర్పంచ్ అంతటి పద్మా రమేష్ గౌడ్ చిన్న కుమారుడు అంతటి రాకేష్ గౌడ్, ఉన్నత విద్య అభ్యసించాలని ఉద్దేశంతో పై చదువులకు ఆస్ట్రేలియాకు వెళ్లి మెల్బోర్న్ కేంద్రంగా చదువును కొనసాగిస్తూ స్విన్ బాన్ యూనివర్సిటీలో సప్లై అండ్ చైన్ ఇన్నోవేషన్ లో మాస్టర్ డిగ్రీ అందుకోవడం జరిగింది.

# ఫర్టిలైజర్ యాప్‌పై అవగాహన సమావేశం

**ఆలేరు, మేజర్ న్యూస్:** ఆలేరు మండలంలోని కొలనుపాక రైతు వేదికలో గురువారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ శాఖ రూపొందించిన ప్రత్యేక ఫర్టిలైజర్ యాప్‌పై అవగాహన వీడియో కాన్ఫరెన్స్ సమావేశం జరిగింది. రాష్ట్రస్థాయిలో వ్యవసాయ శాఖ డైరెక్టర్ గోపి నిర్వహించిన ఈ సమావేశానికి కొలనుపాక రైతు వేదిక నుండి వ్యవసాయ శాఖ అధికారులు, ఎరువుల డీలర్లు పాల్గొన్నారు.ఎరువుల పంపిణీలో పారదర్శకత తీసుకురావడం మరియు గత సీజన్లో యూరియా పంపిణీలో ఎదురైన సమస్యలను నివారించడమే లక్ష్యంగా ఈ యాప్‌ను ప్రవేశపెట్టినట్లు తెలిపారు.ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ డిసెంబర్ 20వ తేదీ నుంచి ఫర్టిలైజర్ యాప్ అందుబాటులోకి వస్తుందని,అదే తేదీ నుంచి యూరియా అమ్మకాలు పూర్తిగా యాప్ ద్వారానే నిర్వహించబడతాయని తెలిపారు.రైతులు,డీలర్లు పూర్తి స్థాయిలో సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్,టెక్నికల్ ఏవో సుజాత,ఆలేరు మండలం ఏఈవోలు,ఎరువుల దుకాణాల డీలర్లు రైతులు పాల్గొన్నారు.



## మండలంలో గెలిచిన సర్పంచ్ అభ్యర్థులు












**హుజూర్ నగర్ రూరల్, మేజర్ న్యూస్** :మండలపరిధిలో 10 గ్రామపంచాయతీలలో జరిగిన మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికల ఫలితాల్లో విజయం సాధించిన గ్రామసర్పంచుల అభ్యర్థులు వీరే. వేపల సింగారం గ్రామ సర్పంచ్ గా చక్కర సైదమ్మ వీరారెడ్డి ( కాంగ్రెస్), బూరుగడ్డ గ్రామ సర్పంచ్ గా యరగని రాధ నాగరాజు ( కాంగ్రెస్), మర్రిగూడెం గ్రామ సర్పంచ్ గా షేక్ నాజియా పాషా ( కాంగ్రెస్), కర్నాల గూడెం గ్రామ సర్పంచ్ గా మచ్చ వెంకటేశ్వర్లు ( కాంగ్రెస్), లింగగిరి గ్రామ సర్పంచ్ గా మేడి సునీత రమణ ( కాంగ్రెస్), అమరవరం గ్రామ సర్పంచ్ గా కర్నాటి శిరీష వీర నాగిరెడ్డి ( కాంగ్రెస్), సీతారాంపురం గ్రామ సర్పంచ్ గా అద్దంకి సైదేశ్వర రావు ( బిఆర్ఎస్), శ్రీనివాసపురం గ్రామ సర్పంచ్ గా కట్టా శ్రీనివాసరావు ( స్వతంత్ర ), లక్కవరం గ్రామ సర్పంచ్ గా గౌవిని లింగస్వామి (టిఆర్ఎస్), గోపాలపురం గ్రామ సర్పంచ్ గా నందిగామ శ్రీను ( కాంగ్రెస్ రెబల్ అభ్యర్థి) లు తమ ప్రత్యర్థులపై విజయం సాధించారు.

## నూతనంగా ఎన్నికైన సర్పంచులకు శుభాకాంక్షలు



**నేరేడుచర్ల, మేజర్ న్యూస్:** హుజూర్నగర్ నియోజకవర్గంలో జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో నూతనంగా ఎన్నికైన గ్రామ పంచాయతీ సర్పంచులకు తెలంగాణ మాజీ సర్పంచ్ల సంఘం నాయకులు సుంకర క్రాంతి కుమార్ శుభాకాంక్షలు తెలిపారు. వివిధ రాజకీయ పార్టీల అండదండలతో సర్పంచులుగా గెలిచి నప్పటికీ గ్రామ ప్రజలందరికీ ఒకే రకమైన సేవలు అందేలా , గ్రామాభివృద్ధి కోసం పాటుపడాలని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి వచ్చే నిధులతోపాటు స్థానిక శాసనసభ్యుల, శాసనమండలి సభ్యుల, పార్లమెంటు సభ్యుల ప్రత్యేక నిధుల నుండి,జిల్లా కలెక్టర్ గారి ప్రత్యేక నిధుల నుండి గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం నిధులు సమకూర్చటంతో పాటు, ప్రాధాన్యత గల అభివృద్ధి పనులు చేయటంలో ముందుండాలని ప్రజల మన్ననలు పొందాలని కోరారు.

## సర్పంచ్ ఎన్నికలలో జయభేరి మోగించిన కాంగ్రెస్

నేరేడుచర్ల, మేజర్ న్యూస్: నేరేడుచర్ల మండలంలో బుధవారం జరిగిన మూడో విడత గ్రామసర్పంచ్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఏకగ్రీవమైన మూడు గ్రామ పంచాయతీలతో కలుపుకొని మొత్తం 14 గ్రామపంచాయతీ లను కైవాసం చేసుకుని తన సత్తా చాటింది. మండలంలో మొత్తం 19 గ్రామ పంచాయతీలు ఉండగా 14 గ్రామపంచాయతీలు కాంగ్రెస్ పార్టీ గెలుచుకోగా, ఐదు గ్రామపంచాయతీలను బిఆర్ఆర్ పార్టీ గెలుచుకుంది. 1.పులగం బండ తండా– బానోతు మంగ (కాంగ్రెస్) ఏకగ్రీవం. 2.పత్తేపురం– ఎదుర సుజాత (కాంగ్రెస్) ఏకగ్రీవం. 3.బూర్గుల తండా– మాలోతు నాగు నాయక్ (కాంగ్రెస్) ఏకగ్రీవం. 4. యల్లారం –దిండిగాల వనజ (కాంగ్రెస్) 5.జానలదిన్నె–గజ్జి సరిత (కాంగ్రెస్) . 6.చిల్లేపల్లి– కొడిద అపర్ణ (కాంగ్రెస్) 7. మేదారం– పారేపల్లి సత్యనారాయణ (కాంగ్రెస్) 8. వైకుంఠపురం –బెజ్జం భవాని (బీఆర్ఎస్). 9.బక్కయ్య గూడెం –శానం సుభద్ర రామయ్య (బీఆర్ఎస్)10. దాచారం –చింతకుంట్ల వీరారెడ్డి (బీఆర్ఎస్). 11. కల్లూరు –చలసాని మంజుల (కాంగ్రెస్) 12. కందుల వారి గూడెం –ఊట్కూర్ మాధవరెడ్డి (కాంగ్రెస్). 13.ముకుందాపురం– పల్లె ఎల్లమ్మ (బీఆర్ఎస్). 14. సోమారం –రహీముద్దీన్ (కాంగ్రెస్)15. పెంచికల్ దిన్నె–నర్సింగ్ చిన్న సోములు (బీఆర్ఎస్). 16. దిర్శించర్ల–బుర్రి శ్రీను (కాంగ్రెస్)17. లాల్ లక్ష్మీపురం –పర్వతం చిన్న వెంకన్న (కాంగ్రెస్). 18. రాళ్లవారిగూడెం –బానోతు విజయ (కాంగ్రెస్). 19.బోడల్ దిన్నె –వంగాల సుజాత (కాంగ్రెస్) సర్పంచ్ అభ్యర్థులుగా గెలిచారు.

## సర్పంచ్ ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం

### 1180 ఓట్ల మెజార్టీ సాధించిన కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి యరగాని రాధ నాగరాజు



**హుజూర్ నగర్ రూరల్, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని బూరుగడ్డ గ్రామంలో జరిగిన మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధించింది. ఎన్నికల ఫలితాల్లో గ్రామంలో ఉన్న 12 వార్డులకు గాను 12 వార్డులు కాంగ్రెస్ పార్టీ వార్డు సభ్యులు విజయం సాధించారు. సర్పంచ్ అభ్యర్థిగా బరిలో నిలబడిన యర గాని రాధానాగరాజు ప్రత్యర్థి పై 1180 ఓట్లతో మెజార్టీ సాధించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ అరుణ్ రాధిక అరుణ్ కుమార్ దేశ్ ముఖ్, మాజీ ఎంపీపీ గూడెపు శ్రీనివాసులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు సర్పంచ్ గా గెలుపొందిన రాధా నాగరాజు దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ రాధా నాగరాజు మాట్లాడుతూ మంత్రి ఉత్తమ్, మార్కెట్ కమిటీ చైర్పర్సన్ రాధికఅరుణ్ కుమార్ దేశ్ ముఖ్, మాజీ ఎంపీపీ శ్రీనివాస్ సహకారంతో గ్రామాభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. సర్పంచ్ ఎన్నికల్లో తమకు ఓటు వేసి గెలిపించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## సర్పంచ్ సుధాకర్ ని అభినందించిన ఎమ్మెల్యే



**నేరడుగొమ్ము,మేజర్ న్యూస్:** నేరడుగొమ్ము మండల కేంద్రంలో బుధవారం జరిగిన మూడవ విడత స్థానిక గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి పులికంటి సుధాకర్ 249 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలునాయక్ ని కలిశారు. గెలిచిన సందర్భంగా కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు జరుపుకున్నాయి.నన్ను నమ్మి కాంగ్రెస్ పార్టీ తరుపున బలపరిచినందుకు గాను ఎమ్మెల్యే బాలునాయక్ కు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కమల్ల వెంకటయ్య ని కలిసి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్ సర్పంచి సుధాకర్ ని,ఉప సర్పంచ్ ఎలిజర్ల శ్రీను ని అభినందించారు. మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కి సర్పంచ్ సుధాకర్ ధన్యవాదాలు తెలిపారు.నా విజయానికి కష్టపడి పనిచేసిన కాంగ్రెస్ కార్యకర్తలకు,గ్రామ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. గ్రామ అభివృద్ధికి నా వంతు కృషి చేసి మండలంలోనే ఆదర్శ గ్రామ పంచాయతీగా తీర్చి దిద్దుతానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలోఉపసర్పంచ్ ఎలిజర్ల శ్రీను, మాజీ ఎంపీటీసీలు గిరి యాదయ్య,అన్నపురెడ్డి వెంకటయ్య,సీనియర్ నాయకులు పలుస శంకరయ్య,ముక్కమల్ల శ్రీను,వెంకటయ్య,శేఖర్, శ్రీను,నాగరాజు,హరీష్, సైదయ్య,ఎల్లయ్య పాల్గొన్నారు.

## 5 గ్రామాలలో రిటర్నింగ్ అధికారుల సమక్షంలో ఉపసర్పంచ్ ఎన్నికలు




**మిర్యాలగూడ మేజర్ న్యూస్:** మిర్యాలగూడ మండలంలోని ఐదు గ్రామాలలో రిటర్నింగ్ అధికారుల సమక్షంలో ఉపసర్పంచ్ ఎన్నిక ప్రక్రియ నిర్వహించి వెంకటాద్రిపాలెం దాసరాజు.అంజయ్య,అవంతిపురం ఉప్పుతల మహేష్, ములకలకాల్ వ షేక్ జానీ పాషా,రాయినపాలెం చిలుకల సతీష్,సీత్యతండా ధనావత్ మంగ్యా లకు ఉపసర్పంచులు గా నియామక పత్రాలను అందజేయడం జరిగిందని సహాయ ఎన్నికల అధికారి మండల పరిషత్ అభివృద్ధి అధికారి శేషగిరి శర్మ తెలిపారు .ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి రమేష్ జిల్లా స్థాయి మాస్టర్ శిక్షకులు గుడిపాటి కోటయ్య రిటర్నింగ్ అధికారులు బొలిశెట్టి బిక్షపతి జి గోపయ్య ధర్మనాయక్, వీరయ్య, రాజు కృష్ణ కాంత్, చంద్రయ్య, ఉస్మాన్ కురువానాయక్ పాల్గొన్నారు.ది

## తీదేడు సర్పంచ్ గా ఉలుపాల స్వప్న



**చింతపల్లి, మేజర్ న్యూస్:**చింతపల్లి మండలం తీదేడు గ్రామ సర్పంచ్ గా 460 ఓట్ల మెజారిటీతో అఖండ విజయాన్ని అందించిన గ్రామ ప్రజలకు సర్పంచ్ ఉలుపాల, స్వప్న శేఖర్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...గ్రామప్రజలందరికి అందుబాటులో ఉంటానని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఫథకాల అమలు విషయంలో పక్షపాతం లేకుండా వ్యవహరిస్తమన్నారు. తనకు ఓటేసి గెలిపించిన గ్రామ ప్రజలకు, తనకు సహాకరించిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## రోటిగడ్డ తండా సర్పంచ్ గా రాజు




**చింతపల్లి, మేజర్ న్యూస్:**చింతపల్లి మండలం రోటి గడ్డ తండా సర్పంచిగా బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి నేనావత్. రాజు అఖండ మెజార్టీతో గెల్పొందారు.ఈసందర్భంగా గ్రామములో మిఠాయిలు పంచుకొని సంబరాలు జరుపు కున్నారు. ఉప సర్పంచ్ గా ఇస్లావత్. నవీన్ , వార్డు నెంబర్లుగా . నేనావత్. పకీర , ఇస్లావత్. పాప్లి నేనావత్.వంశి,. నేనావత్. గమ్మా ,,గత ఐదు సంవత్స రాలుగా ఎంతో ఇబ్బంది పడ్డామని ఇప్పుడు మా ఊరికి రాజు గెలుపుతో ఉపశమనం కలిగిందని బిఆర్ఎస్ కార్యకర్తలు, గ్రామ ప్రజలు తెలిపారు. గ్రామానికి చెందిన సీనియర్ రాజకీయ నాయకులు ఇస్లావత్. చందర్, గ్రామ ప్రజలు పలువురు సర్పంచ్ రాజుకు శుభాకాంక్షలు తెలిపారు.

# అన్నదానం విభాగంలో ఆకస్మిక తనిఖీ



**యాదగిరిగుట్ట, మేజర్ న్యూస్:** యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి దేవస్థానం గురువారం రోజు కార్యనిర్వాహణాధికారి వెంకటరావు దేవస్థాన "శాంత బుష్య శృంగ అన్నదానం" విభాగంలో ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా క్యూలైన్ నిర్వహణ, భక్తులు వేచి ఉండే హాలులో భద్రతా ఏర్పాట్లు,అన్న ప్రసాద రుచి, నాణ్యత నిర్వహణ తీరు, మరియు పరిశుభ్రత తదితర అంశములపై సమీక్షించారు. తనిఖీ సమయంలో భక్తులతో నేరుగా మాట్లాడి, అన్నప్రసాద రుచి, ఆహార నాణ్యత, సిబ్బంది ప్రవర్తన, నిర్వహణ అంశాలపై అభిప్రాయాలు తెలుసుకున్నారు. అన్నదానం నాణ్యత, నిర్వహణ తీరుపై భక్తులు సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యనిర్వాహణాధికారి ఎలాంటి భక్తుడికీ అసౌకర్యం కలగకుండా అన్ని అవసరమైన ఏర్పాట్లు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. పరిశుభ్రతను మరింత మెరుగుపరచేందుకు ఎలక్ట్రిక్ క్లీనింగ్ వాహనాలను ఏర్పాటు చేసి వినియోగించాలని సూచించారు. అదేవిధంగా ఆలయంలో భక్తులకు అందిస్తున్న సేవలు, నిర్వహణపై భక్తులతో చర్చించారు. అన్నదానం హాల్లో కూర్చున్న ప్రతి క్యూలైన్‌లోని భక్తులతో వ్యక్తిగతంగా మాట్లాడారు. అన్నదానం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన దాతల కౌంటర్ డోనర్ సెల్ ను తనిఖీ చేసి, విరాళాలకు సంబంధించిన రిజిష్టర్లు మరియు క్యూఆర్ కోడ్ స్కానర్‌ను పరిశీలించారు. వంటశాల, స్టోర్ రూమ్, రికార్డ్స్ , పరిశీలించి అధికారులకు కొన్ని సూచనలు చేశారు. అన్న ప్రసాద విభాగ సిబ్బంది, సేవకులతో కూడా మాట్లాడారు. దేవస్థానము అందిస్తున్న విశ్వసనీయ సేవలను భక్తులకు చేరవేస్తూ విశేషంగా విరాళాలు పెరిగి భవిష్యత్తులో నిత్య అన్నప్రసాదము మరింత మంది భక్తులకు చేరే విధముగా కృషి చేయాలని సంబంధిత ఎ ఇ ఓ, పర్యవేక్షకులను,ఇంచార్జిలను ఆదేశించారు. భక్తుల రద్దీని బట్టి వ్యవస్థలో అవసరమైన చోట సవరణలు చేయడానికి భద్రతా సిబ్బందికి పలు సూచనలు చేశారు. భక్తుల సౌకర్యార్థం అందుబాటులో ఉన్న మౌలిక సదుపాయాలు, వసతులను సమర్థవంతంగా వినియోగించాల్సిందిగా సిబ్బందిని కఠినంగా హెచ్చరించారు. అన్నదానం భవనం ప్రవేశద్వారం వద్ద భక్తుల సౌకర్యం కోసం చప్పల్ స్టాండ్ ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. తాగునీటి శుద్ధి వ్యవస్థను పరిశీలించి, జల ప్రసాద నీటి స్వచ్ఛతను నిర్ధారించారు. అలాగే తాగునీటి నాణ్యత మరియు భద్రతపై భక్తుల అభిప్రాయాలను కూడా తెలుసుకున్నారు.

## ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం.. పర్యావరణాన్ని కాపాడుకుందాం



**రామన్నపేట, మేజర్ న్యూస్:** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలంలోని ఇస్కిళ్ల ప్రాథమికోన్నత పాఠశాలను పర్యావరణ పరిరక్షణబోర్డు ప్రాజెక్ట్ అధికారికొండూరి,సత్తయ్య పాఠశాలను సందర్శించి మాట్లాడుతూ పాఠశాలలో పర్యావరణ పరిరక్షణను బాధ్యతతో పూర్తి స్థాయిలో అమలుచేస్తున్నారని సంతృప్తిని వ్యక్తం చేయడం జరిగినది. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఒక సారి వాడి పడవేసే ప్లాస్టిక్ ని నిషేధించి జూట్ బ్యాగ్స్, కాటన్ బ్యాగ్స్ వాడాలని తెలియజేస్తూ వాటికి సంబంధించిన పోస్టర్స్ ను ఆవిష్కరించారు. 1984 లో మధ్యప్రదేశ్ లోని భోపాల్ లో యూనియన్ కార్బైడ్ కర్మాగారం నుండి విడుదలైన విషపూరిత వాయువు వేలాది మందిప్రాణాలను బలికొందని, చెత్త ను కాల్చడం ఆరోగ్యానికి ప్రమాదకరం, నేరమని, పెరుగుతున్న కాలుష్యం వల్ల ఏర్పడే సమస్యలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. చెత్త వ్యర్థాలు, అమ్మోనియం, కార్బన్ మోనాక్సైడ్ , క్లోరో ఫ్లోరో కార్బన్స్ లాంటి విష వాయువులు వాయు కాలుష్యానికి, కారణమవుతున్నాయని అన్నారు. ఈ సమావేశంలో పాఠశాలఇంచార్జి ప్రధానోపాధ్యాయులు సిలివేరు అనిల్ కుమార్, మాట్లాడుతూ ప్లాస్టిక్ కవర్స్, ప్లాస్టిక్ బాటిల్స్ ,వాడకూడదని ప్రకృతిని మనం రక్షిస్తేనే ప్రకృతి మనల్ని రక్షిస్తుందనితెలియజేశారు, ఈ కార్యక్రమం లో పాల్గొన్నవారు ఉపాధ్యాయులు పి.నరేందర్ , ఎస్.కృష్ణయ్య , వాలంటీర్ ,టీచర్స్ ప్రశాంతి, సుల్తానా, మహేశ్వరి, రామేశ్వరితదితరులు,పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధికి బాటలు వేస్తూ ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా



**చౌటుప్పల్, మేజర్ న్యూస్:** గుండ్లబావి గ్రామ అభివృద్ధికి బాటలు వేస్తూ.. ఒక ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా అని గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని సర్పంచ్ నందగిరి వెంకటేష్ గౌడ్ అన్నారు. తనపై విశ్వాసం ఉంచి గ్రామ సర్పంచిగా ఎన్నుకున్న గుండ్లబావి గ్రామపంచాయతీ ప్రజలందరికీ సర్పంచ్ నందగిరి వెంకటేష్ గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ... కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ఇచ్చిన హామీలన్నిటిని అమలు చేస్తానని తెలిపారు. నేను గ్రామ పంచాయతీలో ప్రజలందరిని పార్టీ భేదం లేకుండా తన దగ్గరకు వచ్చిన ఏ సమస్యనైన పార్టీలకతీతంగా పరిష్కారంకై కృషి చేస్తానని తెలియజేశారు. తనకు ఓటు వేసి సర్పంచి గెలిపించిన గ్రామ ప్రజలకు,నాయకులకు,కార్యకర్తలకు పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గుండ్లబావి గ్రామపంచాయతీ ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని దుర్వినియోగం చేయకుండా గ్రామ అభివృద్ధికి ప్రజల సంక్షేమానికి శక్తివంచన లేకుండా పాటుపడి గ్రామస్తుల రుణం తీర్చుకుంటానని తెలిపారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



**భూదాన్ పోచంపల్లి, మేజర్ న్యూస్:** భూదాన్ పోచంపల్లి మండల పరిధిలోని వంకమామిడి గ్రామానికి చెందిన మహమ్మద్ హాజీ బాబా మృతి చెందడంతో గురువారము వారి కుటుంబ సభ్యులకు కాసుల బాలకృష్ణ రూ.5000 ,సర్పంచ్ మచ్చ శ్రీనివాస్ రూ.5000 ల ఆర్థిక సహాయాన్ని అందజేసి వారికి చేయూతనిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ జింక జంగయ్య,మచ్చ కృష్ణ, మచ్చ స్వామి, చెక్క వెంకటేశం ,బొడిగే శివ గౌడ్, మచ్చ లింగస్వామి, చెక్క జంగయ్య, గాలి స్వామి, కుంభం లింగస్వామి, చుక్క రమేష్, చెక్క రాజు, ఉడుతల శేఖర్ ,గాలి శ్రీరాములు గాలి లక్ష్మయ్య, మచ్చ నరసింహ పాల్గొన్నారు.

## అనర్హత పై రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడిన అసెంబ్లీ స్పీకర్:తాటికొండ సీతయ్య



తుంగతుర్తి మేజర్ న్యూస్: రాష్ట్ర శాసన సభ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ కారు గుర్తు పై గెలిచిన శాసన సభ్యులు 10మంది కాంగ్రెస్ పార్టీలో చేరడం పై స్పీకర్ అనర్హత వేటు వేయాల్సిఉండగా రాజ్యాంగఉల్లంఘనకు పాల్పాడుతూ అనర్హత పిటిషన్ లను రద్దు చేయడం సరియైంది కాదు అని మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాటికొండ సీతయ్య అన్నారు. అత్యున్నత న్యాయ స్థా నం సుప్రీం కోర్టు స్పీకర్ ను నిర్ణయం తీసుకొమ్మని ఆదేశం ఇచ్చినప్పటికి ముఖ్యమంత్రి సూచన మేరకు పిటిషన్లు రద్దు చేయడం సరి కాదు. ఇంతటితో ఆగి పోదు టిఆర్ఎస్ పోరాటం పది మంది పార్టీ మారిన ఎమ్మెల్యే ల పదవీ రద్దు అయ్యేంత వరకు హైకోర్టు. సుప్రీంకోర్టు ల ద్వారా చట్టపరమైన పోరాటం బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకత్వం కొనసాగిస్తదని అన్నారు.

## ప్రజలకు అందుబాటులో ఉండి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలి



**రామన్నపేట, మేజర్ న్యూస్:** ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి ప్రజారంజక పాలన చేసి గ్రామాలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్ రెడ్డి అన్నారు, యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం లోని మునిపంపుల,దుబ్బాక గ్రామాలలో సిపిఎం బలపరిచిన సర్పంచులు బొడ్డుపల్లి వెంకటేశం, గట్టు నర్సింహా ను స్థానిక సిపిఎం కార్యాలయంలో సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా నాయకులు మేక అశోక్ రెడ్డి మాట్లాడుతూ స్థానిక ఎన్నికల్లో డబ్బు,మద్యం ప్రలోభాలు మితి మీరి పోతున్న తరుణంలో ప్రజలను ప్రలోభపెట్టకుండా పోరాటలే పెట్టుబడిగా గెలవడం అభినందనీయమని అన్నారు. ప్రజల సమస్యలను అనునిత్యం అధ్యయనం చేసి పరిష్కారం కొరకు చొరవ చూపాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు నిజమైన పేదలకు దక్కే విధంగా చూడాలని అర్హులైన వారికి ఇండ్లు, పెన్షన్స్, రేషన్ కార్డులు అందించి గ్రామాలను కమ్యూనిస్టు కోణంలో ఆదర్శంగా నిలపాలని అన్నారు. ఈ కార్యక్రమంలోగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు రాగిరు కిష్టయ్య, సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యుడు బోయని ఆనంద్,మాజీ వైస్ ఎంపీపీ నాగటి ఉపేందర్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు గొరిగే సోములు,మండల కమిటి సభ్యుడు మేడి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## ధర్మపురం సర్పంచ్‌గా కొత్తదశరథ ఉపసర్పంచ్ గా చింతరెడ్డి వేణుగోపాల్ రెడ్డి





**మిర్యాలగూడ, మేజర్ న్యూస్:** మిర్యాలగూడ డివిజన్ వ్యాప్తంగా ఈనెల 14న జరిగిన రెండవ విడత గ్రామపంచాయతీ ఎన్నికలలు రసవత్తరంగా కొనసాగాయి. మాడుగుల పల్లి మండలం లో నిధర్మపురంగ్రామపంచాయతీలో హోరాహోరీగా జరిగి న ఎన్నికలలో 1164 ఓటర్లకు గాను 1136 మంది ఓటర్లు తమఓటును వినియోగించుకొన్నారు .కాంగ్రెస్ అభ్యర్థిగా మాజీ ఎంపీటీసీ కొత్త దశరథ ఎన్నికల బరిలో నిలిచి తన అదృష్టాన్ని మరోసారి పరీక్షించుకోగా ఇ తనికి 561 ఓట్లు బిఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేసిన బంధనపు రాజు కు 304 , ఇండిపెండెంట్లు గా పోటీ చేసిన కన్నెబోయిన నాగరాజు కు 176 , జానకి రాములు 77 సైదులు 18 ఓట్లను సాధించారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన కొత్త దశరథ తన సమీప అభ్యర్థి రాజు పై 257 ఓట్ల ఆధిక్యం తో విజయం సాధించారు. ధర్మపురంగ్రామపంచాయతీలో 8 వార్డులకు గాను ఒకే ఒక వార్డు తిరస్కరణకు గురి కావడంతో మిగిలిన ఏడు వార్డులలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు విజయం సాధించారు .గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ స్థానానికి జరిగిన ఎన్నికలలో 8వ వార్డుకు చెందిన కాంగ్రెస్ పార్టీ వార్డు సభ్యుడు చింతరెడ్డి వేణుగోపాల్ రెడ్డి ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ సర్పంచ్ కొత్త దశరథ, ఉప సర్పంచ్ చింతరెడ్డి వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ గ్రామపంచాయతీ ప్రజలు తమపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జయ వీర్ రెడ్డి ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షుడు కొండేటి మల్లయ్య తోపాటు పాటు ఇతర నాయకుల సహకారంతో గ్రామపంచాయతీ సమగ్ర అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామన్నారు.

